# జమీన్ రైతు

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 40
స్థాపితం: 1930
2-10-1987
శుక్రవారం
10 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# పదవి వదలక తప్పనిస్థితి కల్పిస్తారా?

ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి మధ్య విస్తరిస్తున్న మనస్పర్థలు తారాస్థాయిపై పత్రికలకెక్కడంతో హఠాత్తుగా రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కింది. బుధవారం ఉదయం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో విస్తృతంగా వచ్చిన వార్తా

**మా ప్రత్యేక విలేఖరి**

కథనంపై తెలుగుదేశం వర్గాలు తీవ్రంగా చర్చించుకుంటున్నాయి.

ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తిరుపతి విహారాశ్రయంలో ఈ వార్త చూశారు. అయితే ఆయన అప్పటి కప్పుడు దీనిపై ఏ వ్యాఖ్య చేయలేదు. కనీసం ప్రతిస్పందనకూడా ప్రదర్శించలేదు. చంద్రశేఖరరెడ్డి, గంగాధరంల బహిష్కరణలనాటినుంచే శ్రీనివాసులురెడ్డి అసంతృప్తితో, అలకతో, ఆవేదనతో ఉడికిపోతున్నారు. తదనంతరం అత్యంత శీఘ్రగతిన జరిగిన పలు సంఘటనలు ఆయనకు మరీ మనస్తాపం కల్గించాయి.

అయితే తెలుగుదేశం ఆవిర్భావం నుంచి శ్రీనివాసులురెడ్డి తన వ్యక్తిత్వాన్ని చంపుకునే వ్యవహరిస్తున్నారని చెప్పాలి! రాజకీయంగా తన అనుభవం స్థాయిలను కించపరచే సంఘటనలు జరిగినా, తన వ్యక్తిత్వానికి అవమానకర పరిణామాలు సంభవించినా సహించి మంత్రిపదవి కాపాడుకుంటూ వచ్చారు ఎవరేమన్నా. తన అనుచరులను ఎవరెంత అవగ్రహించినా, నమ్మిన వారు కళ్ళెదుటే నష్టపడి మునిగిపోతున్నా తన వరకు తనకు మిగిలితేచాలు అన్న ధోరణిలో వ్యవహరించేవారు.

ఈమధ్య ఆయనలో అగ్నిపర్వతధోరణులు తొంగి, అహంభావం, ఆశ పెరిగిపోయాయి ప్రజలలో తన ప్రత్యేకతను రుజువు చేసుకోవాలన్న తహతహ, స్వాభిమానం పెచ్చరిల్లుతున్నాయి. ఆయన మాటిమాటికి రాష్ట్రంలో తను నంబర్ టు వని చెప్పుకోవడం ఎన్టీఆర్‌కు నాదెండ్ల నాటి రోజులు గుర్తుకు తెచ్చింది. ఆనాటినుంచి ఆయన శ్రీనివాసులురెడ్డి పట్ల విముఖత పెంచుకుంటూ వస్తున్నారు. రెవిన్యూ మంత్రి ప్రజా విజ్ఞప్తుల దినం పేరిట రాష్ట్ర పర్యటనలు

## రెవిన్యూమంత్రిపై ముఖ్యమంత్రికి మోజు తగ్గిందా?
## అన్నను ధిక్కరించే ధైర్యం మంత్రిలో కలిగిందా?

తలపెట్టడం ఈ అనుమానాలను పెనుభూతంగా మార్చివేసింది.

శ్రీనివాసులురెడ్డిని వెల్లకొట్టడానికి గల ఏ అవకాశాన్ని ఎన్టీఆర్ వదలిపెట్టడంలేదు. ఎన్‌సి బహిష్కరణాదులను ప్రక్కనపెట్టినా; నెల్లూరుజిల్లా పర్యటన, నారాయణమ్మపై చర్య, విజిలెన్స్ దర్యాప్తువంటివి రెవిన్యూమంత్రి ప్రతిష్టను కించపరిచేవే! శ్రీనివాసులు రెడ్డికికూడా బహిరంగంగా తనను అవమానిచేసే ప్రయత్నాలు ప్రారంభమైనాయన్న సహనం పూర్తిగా అంతరించింది. తాను ఎంత సర్దుకొనిపోవాలనిచూసినా, ఎన్ని అవమానాలను దిగమింగినా, ముఖ్యమంత్రి తనను మానసికంగా హింసిస్తున్నారని ఆయన వాపోతున్నారు. "నేను ఎన్టీఆర్ కోసం చేయవలసిందంతాచేశాను. ఈ వయసులో నాకెంతో ప్రియమైన త్రాగుడు అలవాటు వదలుకొన్నాను; సిగరెట్లు మానివేశాను; ఎన్టీఆర్‌ను ఎవరేమి అన్నా వారిపై విరుచుకుపడ్డాను. అందరికీ విరోధులుగా చేసుకున్నాను. ఇంతచేస్తే నాకు దక్కిన ఫలం ఇదీ" అని వాపోతున్నారు శ్రీనివాసులురెడ్డి.

కాంగ్రెస్‌కు అనుకూలురైన ఇద్దరు విలేఖరులు నెల్లూరులో ఏదోచెప్తే అది నమ్మి, తనను అనుమానించే స్థితికి ఎన్టీఆర్ దిగజారడంకూడా ఆయన ఆవేదనగా చెప్తున్నారు.

శ్రీనివాసులురెడ్డి ఎంత ఆవేదన చెందినప్పటికీ ఎన్టీఆర్ ధోరణిమాత్రం మారడంలేదు. వ్యక్తిగత బలం పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని ఎదగనిస్తే తనకు ఎప్పటికైనా ప్రమాదమేనని ఆయన భయం. శ్రీనివాసులురెడ్డిని బర్తరఫ్ చేయడం, శాఖల తగ్గింపువంటి శిక్ష కఠినంగా చేయడంవల్ల ప్రజలలో ఆయనకు సానుభూతి పెరిగే ప్రమాదముంది కాబట్టి, ఆయనే తనంతట తాను రాజీనామా చేసే పరిస్థితి కల్పించాలని ఎన్టీఆర్ తలపెడుతున్నట్లు జరుగుతున్న సంఘటల

—కొరవ 8వ పేజీలో


## ఆహ్వానం

87 అక్టోబర్ నాలుగున సాయంత్రం 6, 7 గంటల మధ్యన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్టు మరియు మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో ఇ. ఎన్. టి. ప్రొఫెసర్‌గా వుంటున్న

డా॥ కె. కె. రామలింగం ఎఫ్. ఆర్. సి. ఎస్.

గారిద్వారా ప్రారంభమై, నా క్లినిక్ ఆరంభం కాబోతున్నది.
ఎల్లుండి జరగబోయే ఆ సంరంభానికి, మీకై ఎదురుచూస్తూ—

డా॥ వై. ఎన్. రెడ్డి
**Dr. Y. N. REDDY** M. B. B. S.
D. L. O. (Madras) FAMS ENT (Vienna)
చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్టు (వియన్నా)
20/200 తిక్కన టెలిఫోన్ భవన్‌వద్ద, బృందావనం, నెల్లూరు.

Your presence is my exult
Your absence is my insult

**ENT CLINIC** Near Thikkana Telephone Bhavan
20/200, Brindavanam, Nellore 524 001.

# నూతన నాయకత్వంకోసం తెలుగుదేశం అన్వేషణ!

**జిల్లా రాజకీయాలలో రానున్న మార్పులు**

—కొరవ 8వ పేజీలో

## పినాకిని తీరం

—కొరవ 8వ పేజీలో


# OWN A PLOT IN MADRAS CITY

**Greetings and good wishes to our esteemed constituents and depositors on the auspicious**

## VIJAYADASAMI DAY

**Our subsidiary company, M/s. International Real Estates offers to Nellore people a great opportunity to own a plot of land in Madras Corporation limits with the following outstanding features.**

# INTERNATIONAL REAL ESTATE

1) **Sister Company of M/s. J. V. Finance Company**
2) **4 Kms. from Chiranjeevi & Rajanikanth house.**
   **2 Kms. from Rani Company**
3) **M.M.D.A. approved in final Stages**
4) **Within city limits**
5) **Only few plots left. Contact 3470 Nellore or 471119 (Madras) for booking**
6) **Site inspection will be arranged.**

Yours faithfully,
**J. V. REDDY**
MANAGING PARTNER

# బ్రహ్మచెముడునూ బాగుచేసే పద్ధతి కనిపెట్టారు విదేశీయులు!

వర్శేష్ఠ్రాణాం నయనం ప్రధానం అని పెద్దలు అంటుంటారు కానీ, చెవి కూడా తక్కువ ప్రాధాన్యం కల్గిందేమీ కాదు. శ్రవణశక్తి లోపించినవారు సామాజిక జీవనంలో ఎదుర్కొనే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. చెవుడు అనేది అత్యంత బాధాకరమైన అంగవైకల్యం. చూపులేని వ్యక్తి నిస్సహాయంగా వున్నట్లు కనిపిస్తాయి; కానీ చెవుడున్న వ్యక్తి అందరితో కలసి మెలసి సాధారణంగా తిరగలేడు. పదిమందిలో ప్రత్యేక వ్యక్తిగా, ఒంటరితనం బాధించవలసి వస్తుంది. ఈ విన్నపాలు ఆత్మహత్యలవంటి దురాగతాలకు దిగే పిల్లల్ని కూడా లేకపోలేదు.

శ్రవణశక్తి మనిషికి సాంఘికంగానే కాదు, శారీరకంగా కూడా పలు అవరోధాలు కల్పిస్తుంది. తల్లి గర్భంనుంచి వెలికి వచ్చిన తర్వాత శిశువుకు వినికిడి శక్తివుంటేనే ధారణశక్తి వస్తుంది. పుట్టు చెవుడు సంక్రమిస్తే మాటకూడా పడి పోక మూగగా మిగిలిపోవాల్సిందే!

మానవజీవిత మనుగడకు ఇంత అవశ్యకమైన ఈ చెవి ప్రధానంగా రెండు భాగాలుగా విడబడుంది. ఒకటి బయటకు కన్పించేచెవి లేదా కండక్టివ్ అప్పారటస్. ఇందులో కర్ణభేరి (గూబ) మూడు చిన్న ఎముకలు వుంటాయి. రెండవది పర్సీవింగ్ అప్పారటస్. ఇందులో శబ్దాలను గ్రహించే ఆర్గాన్ ఆఫ్ కోర్టి (corti) కోక్లియా (Cochlea) శబ్దాలను మెదడుకు చేరవేసే ఆడిటరీ నర్వ్ వుంటాయి.

బయటకు కన్పించే చెవి (ఆరికల్) బయటనుంచి శబ్ద తరంగాలను స్వీకరించి, కర్ణభేరి(టింపానిక్ మెంబ్రేన్స్)కు చేరవేస్తే ఆ తక్షణికంగా అక్కడ ఉన్న వినికే ప్రకంపనాలు చెవిలోని ఎముకలను (Ossicles) కదలించి, తద్వారా ఆర్గాన్ ఆఫ్ కోర్టికి చేరవేస్తాయి. అక్కడ నుంచి శబ్దతరంగాలను ఆడిటరీ నర్వ్ మెదడుకు చేర్చుతుంది. అప్పటికి వినికిడి శక్తి ప్రక్రియ పూర్తి అవుతుంది.

**డా॥ వై. ఎస్. రెడ్డి**
ఎం. బి. బి. ఎస్; డి. ఎల్. ఒ;
ఎఫ్. ఐ. ఎం- ఇ. ఎన్. టి.
(వియన్నా)

అందువల్ల మనిషికి శబ్దగ్రహణశక్తి వుండాలంటే ఈ చెవిభాగాలన్నీ సక్రమంగా పనిచేయాలి ఏ కారణంవల్ల వీటిలో వ్యత్యాసం ఏర్పడినా, ఎంత కొద్ది పరిమాణంలోనైనా అవి స్పందించక పోయినా వినికిడి శక్తితగ్గి చెవుడు వస్తుంది.

చెముడులో కూడా పలురకాలున్నాయి. కోక్లియర్ దశవరకు ఈ సమస్య తలెత్తినా, ఆ లోపం సరిదిద్ది వినికిడిని పెంచేందుకు వైద్యవిధానాలు అందుబాటులోవున్నాయి. కర్ణభేరిలో రంధ్రం ఏర్పడినా ప్లాస్టిక్‌సర్జరీద్వారా మూసి వేయవచ్చు. చెవిలోపల్నే అబ్బుబవల్ల లోపలున్న ఎముకలు అస్తవ్యస్తమైనా, ఒకదానికొకటి సంబంధంలేకుండా విడిపోయినా, అబ్బు నయంచేసిన తర్వాత ప్లాస్టిక్ రికన్‌స్ట్రక్టివ్ సర్జరీద్వారా సరిదిద్దవచ్చు. ఆపరేటింగ్ మైక్రోస్కోప్ ద్వారా లోపలి అవయవాలను గమనిస్తూ చేసే ఈ ఆపరేషన్ ఇప్పుడు నెల్లూరులో కూడా చేసుకోవచ్చు.

అయితే వినికిడిశక్తి తగ్గిపోవడానికి కోక్లియా తర్వాత భాగంలో లోపం కారణమైతేమాత్రం సరిదిద్దడానికి ఇప్పటివరకు వైద్యవిధానాలే ఏర్పడలేదు ఇటువంటి వారికి చెవుడు మెషిన్ పెట్టినా వినపడదు. ఇక జీవితంలో ఆ అదృష్టానికి నోచుకోలేని నిర్భాగ్యులుగా పరిగణించబడుతూ వచ్చారు. అటువంటి వారికి మందూలేదు, ప్లాస్టిక్ సర్జరీలూ ఫలితాలు ఇవ్వలేదు. ఈ సమస్య నెదుర్కొనే పిల్లలకోసమే చెవుడు మెషిన్లు ఏర్పడ్డాయి. పాపం ఈ పిల్లలు బ్రతికినంతకాలం బధిర ప్రపంచంలో క్రుంగి పోవలసి వస్తున్నది.

అయితే ఇటీవల కాలంలో కొన్ని అగ్రరాజ్యాలు ఈ సమస్యను కూడా అధిగమించగల్గే అపురూప వైద్య ప్రక్రియలను కనిపెట్టాయి. దీన్ని కోక్లియర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్ అని పిలుస్తున్నారు! అదృష్టవశాత్తు వియన్నాలోని యూనివర్శిటీ ఇ. ఎన్. టి. ఆస్పత్రిలో

—కొరవ 9వ పేజీలో

## డెంటల్ అసోసియేషన్ సదస్సు

వైద్యరంగ చరిత్రలో విశేషమైన సదస్సు ఒకటి నెల్లూరులో త్వరలో జరగబోతూంది. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ తొమ్మిదవ వార్షిక సదస్సు నవంబర్ 13 14 తేదీలలో నెల్లూరులో జరుపుతున్నారు. ఈ సదస్సు నిర్వాహక కమిటీకి అధ్యక్షుడు టౌన్‌లో ప్రసిద్ధి చెందిన దంతవైద్యుడు డాక్టర్ జి కొండారెడ్డి, కార్యదర్శి డాక్టర్ జి వి రఘునాథరెడ్డి కోశాధికారి డాక్టర్ ఎస్. రామమోహనరావు దంతవైద్యంలో జరుగుతున్న అధునాతన పద్ధతులను గురించి సదస్సులో చర్చిస్తారట. ఈ సందర్భంగా ఉచిత దంత చికిత్సా శిబిరాన్ని కూడా నిర్వహించనున్నట్లు డాక్టర్ కొండారెడ్డి తెలియజేస్తున్నారు.

## శ్రీరామ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఖాతాదార్ల సమావేశం

శ్రీరామ్ ఇన్వెస్ట్‌మెంట్స్ డిపాజిట్ల సేకరణ సందర్భంగా ఖాతాదార్ల సమావేశం ఈ నెల 26 తేది జరిగింది. సంస్థ అసిస్టెంట్ బ్రాంచి మేనేజరు శ్రీ పి రామమూర్తి ముఖ్య అతిథి; అడ్వకేట్లు శ్రీ ఎం. సుందరాచారి, శ్రీ ఎస్ మల్లికార్జునశర్మ, శ్రీ టి వి. చెట్టి ప్రసంగించారు. సంస్థ డెవలప్‌మెంట్ మేనేజర్ కుమారి ఎస్. జానకి సంస్థ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బ్రాంచి మేనేజరు శ్రీ గోవిందరాజులు వందనాలు చెప్పారు.

## వికలాంగుల సమితి కొత్త కార్యవర్గం

జిల్లా వికలాంగుల సంక్షేమ సమితి కొత్తకార్యవర్గం అధ్యక్షుడుగా శ్రీ సిహెచ్. వి. మల్లిరాజు, ఉపాధ్యక్షుడుగా శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు, కార్యదర్శిగా శ్రీ సి హెచ్ శ్రీనివాసులురెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె ప్రకాష్, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్ కె. తియాజుద్దీన్, కోశాధికారిగా శ్రీ ఎ. వెంకటేశ్వర్లు ఎన్నికైనారు.

# నెల్లూరు సంగతులు

## చాతుర్మాస్య వ్రతం

చాతుర్మాస్య మహావ్రతం సందర్భంగా నవలాకులతోటలో అక్టోబర్ 3వతేది నుండి, నవంబర్ ఒకటోతేది వరకు శ్రీ రామకృష్ణాశ్రమ పూర్ణానంద స్వామిజీ ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తారని శ్రీ దివ్యయోగ ఆశ్రమం అధ్యక్షుడు శ్రీ బాలయోగస్వామి తెలియజేస్తున్నారు.

## కళామందిర్ సాంస్కృతిక పోటీలు

కళామందిర్ సాంస్కృతిక సంస్థవారు వచ్చే ఏడాది జనవరి 3 తేది నుండి 9 తేది వరకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారట. పౌరాణిక నాటకాలు, రంగస్థల పద్యాలు, కా ఫ్రీ యు, లలిత సంగీతాలు, నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, విద్యార్థులకు వ్యాసరచన, ఫ్యాన్సీడ్రెస్ పోటీలు వుంటాయట. వివరాలు టి. దాశరథి, కళామందిర్, పొట్టి శ్రీరాములు బొమ్మదగ్గర, మూలాపేట, నెల్లూరు చిరునామా నుండి తెలుసుకోవచ్చు ★


తక్కువ సిమెంట్‌తో ఎక్కువ ఫలితం పొందండి
కట్టుబడిలో ఆదాచేయండి

**భీమా సిమెంట్ వాడండి**

( I. S. I. సర్టిఫికేట్ పొందబడినది )

- అధునిక సాంకేతిక విధానములతో ఉత్పత్తి చేయబడినది.
- అత్యుత్తమమైన సున్నపురాయినుండి తయారుకాబడినది.

శ్రీహరికోట రాకెట్ కేంద్రము, తెలుగుగంగ, పి. డబ్లు. డి, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, ఆర్. టి. సి., పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఎ. పి. హౌసింగ్ కార్పొరేషన్, ఇంకనూ ఎన్నో ప్రభుత్వ శాఖలకు సప్లయిచేయబడి వినియోగదారుల ప్రశంసలను అందుకొన్నది.

భీమా సిమెంట్‌తో కట్టుబడి- భవిష్యత్ భద్రతకు పెట్టుబడి.

కె. రాధాకృష్ణయ్య
కల్లూరు R. S.
ఛైర్మన్

శికాకొల్లు సుబ్బారావు
శింగరాయకొండ
మేనేజింగ్ డైరెక్టర్

# నెల్లూరు నలుచెరగుల్లో

## విహారి వ్యాఖ్యానుడు

### జెండావీధి స్కూలుకు 10 లక్షలతో

జెండావీధి హైస్కూలు అభివృద్ధికోసం ప్రతిపాదిస్తున్న 80 అంకణాల స్థలాన్ని 10 లక్షలు పెట్టి కొనాలని ఛైర్మన్ కల లెతుకున్నారు. దీనిపై కౌన్సిల్‌లో 29 నేది పెద్ద రభస జరిగింది.

10 లక్షలతో ముష్టి 80 అంకణాల స్థలం కొనుగోలు చేయటం మూర్ఖత్వం. అంత డబ్బు వుంటే ఉన్న స్థలంలో పాత భవనాలు కూలగొట్టి దేవేంద్రభవనం నిర్మించవచ్చు. ఇలా అధ్వాన్నంగా వున్న అన్ని మునిసిపల్ హైస్కూళ్ళ గతిని మార్చవచ్చు.

ఛైర్మన్‌గారూ! ఒక్క కొన్ని ఓట్ల కోసం మునిసిపల్ ధనాన్ని ఇంత నిర్లక్ష్యంగా ఖర్చుపెట్టడం అన్యాయం. ప్రజలు దుమ్మెత్తిపోయకముందే ఆ ప్రతిపాదన విరమించండి.

### అంబాసిడర్ కారు అమ్మకము

అంబాసిడర్ కారు 1977 మోడల్ (నం. ఎ. పి. ఆర్. 5108) అమ్మకమునకు సిద్ధముగా యున్నది. ఆసక్తిగలవారు బ్యాంకు డ్రాఫ్టు ద్వారా రూ. 10000/-లు ధరావత్తు మొత్తముతోపాటు తమ ఆఫర్‌ను తెల్లకాగితముపై వ్రాసి సీల్డు కవరులో వుంచి మా ఆఫీసుకు 12-10-87 తేది సాయంత్రము 5 గంటలకుగాని అంతకుముందుగాని చేరేలా దాఖలు చేయవలెను. ఏ కారణము తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించుటకు తిరస్కరించుటకు కార్పొరేషను వారికి సర్వహక్కులు కలవు.

అమ్మకొనబడిన టెండరుదారులకు ధరావత్తు మొత్తముతో పాటు మిత్తము సొమ్మును ఆదేశించిన గా... కార్పొరేషను నిర్ణయించిన ధరమునగాని చెల్లించవలెయును.

ఈ ప్రకటన, అమ్మకము షరతులు ఎట్టి నోటీసు లేకుండా తమ స్వంతం నిర్ణయానుసారము మార్చుకొను అధికారం కార్పొరేషనుకు కలదు.

ఇతర వివరములకు ఏరోజునైనా సమ్మయమున ఈ క్రింది అడ్రసులో సంప్రదించవచ్చును.

బ్రాంచి మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన
మునిసిపల్ పార్కు ఎదురుగా, మూలపేట
నెల్లూరు-524 003 ఫోను: 7393

### ట్రెజరీలో మరొక గోల్మాల్

నెల్లూరు ట్రెజరీ కార్యాలయం అవినీతితో ఎంత కుళ్ళిపోయిందో గతవారం సవివరంగా ద ర్శిం చా ం. ఇప్పుడు మరిన్ని గోల్మాల్ సంఘటనలు, కుంభకోణాలు కొత్తగా వెల్లడవుతున్నాయి. నాటితో పురాన పైనదిః పృ ద్ధా ప్య ఫిం ఛ న్ల స్వాహా! దొంగ పేరుముద్రలు సృష్టించి పెన్షన్‌లు ఇచ్చినట్టు రికార్డులు తయారు చేసి నిల్వంత వీటిని స్వాహా చేశారన్న ఆరోపణ ఒకటి బలీయంగా వినిపిస్తోంది. ఉన్నతాధికారులెవరైనా దర్యాప్తు చేస్తే తప్ప వాస్తవాలు వెలికిరావు.

### సర్వోదయ సస్పెన్షన్

సర్వోదయకాలేజి పెదుర్పాళెం ఆర్థంలో ప్రారంభమైంకోకాని, తప్ప రావిత్తు జరగని రోజే వుండదంటేను చివరకి మాటికి గల్లీ కష్టాలు పెట్టుకొని బజారున పడటం వీరికి రివాజైపోయింది.

సి సి మెల్యాచార్యులుగారు ఇప్పుడు కొత్తగా మరొక వివాదం సృష్టించారు. తనపై అవినీతి ఆరోపణలు వచ్చి, అవి రుజువు కాకోయే సమయంలో తెలివిగా రాజీనామా సమర్పించి తప్పుకున్నారా మళ్ళీ! ఇప్పుడూ అంతే తెలివిగా ప్రవర్తించి తనకనుకూలురైన కమిటీని దారిలోకి తెచ్చుకుని మొన్న 27 తేది ఒక సమావేశం ఏర్పాటు చేశారు.

—కొరవ శివ పేటలో

### గొప్ప అవకాశం

ప్రపంచ క్రికెట్ వీరులను మీ ఇంటికి ఆహ్వానించండి



రూ. 850/- చెల్లించి టి.వి.ని మీ ఇంటికి తీసుకొని వెళ్ళండి! వివరములకు సంప్రదించండి.



KONARK TV
(గ్రండిగ్ West Germany)

M/s. సమ్‌థింగ్ స్పెషల్
పినాకినీ సూపర్ మార్కెట్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోను: 7405

రిఫ్రిజిరేటర్లు, మిక్సీలు వాషింగ్ మెషిన్లు మొదలగునవి సులభ వాయిదాలలో లభించును.

# శ్రద్ధాంజలి



ఇందుకూరుపేట మండల కాంగ్రెస్ నాయకుడు
మాకు అత్యంత ఆత్మీయుడు, స్నేహపాత్రుడు

## బట్టేపాటి రాధాకృష్ణారెడ్డి

26-9-87 తేది ఆకస్మికంగా మరణించడం
మాకు దిగ్భ్రాంతిని కలుగజేసింది. ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ
వారి ఆత్మకు శాంతిని చేకూర్చమని సర్వేశ్వరుని ప్రార్థిస్తూ
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాము.

సి. వి. శేషారెడ్డి
మాజీ శాసనసభ్యుడు

మెట్టా చంద్రశేఖరరెడ్డి
అధ్యక్షుడు, నెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్

పిడూరు పద్మాకరరెడ్డి
సెక్రెటరీ, ఇందుకూరుపేట యూత్ కాంగ్రెస్ కమిటీ

తెలవాడ రామచంద్రారెడ్డి
అధ్యక్షుడు, ఇందుకూరుపేట మండల ప్రజాపరిషత్ మరియు
ఇందుకూరుపేట మండల కాంగ్రెస్ కమిటీ

రాయసం వెంకటేశ్వరరావు
డైరెక్టరు, ఇందుకూరుపేట రూరల్ బ్యాంకు

గునుపాటి రమేష్‌రెడ్డి
డైరెక్టరు ఇందుకూరుపేట రూరల్ బ్యాంకు.

# చౌకబారు చిత్రాలు తీస్తే తప్ప ప్రేక్షకులు ఆదరించరా?

''అప్పుడొస్తున్న సినిమాలు చూస్తుంటే మనం ఎటు పయనిస్తున్నామో తెలియడం లేదు. యువతరాన్ని నైతిక పతనం చెందించే చిత్రాలు తయారవుతున్నాయి. కథ లేకపోయినా కళాత్మకంగానూ ఉండటం లేదు. ఆ రోజుల్లో గూడవల్లి రామబ్రహ్మంగారు, బి. ఎన్. రెడ్డిగారు, వై. వి. రావు మున్నగు ప్రముఖులు సమాజానికి తోడ్పడే ఎన్ని చక్కని చిత్రాలు నిర్మించలేదు? అవన్నీ బాగా ఆడాయి కదా! మరి, అట్లాంటి చిత్రాలు ఇప్పుడెందుకు తయారవడంలేదు! ఫైటు, సెక్సు దృశ్యాలతో చిత్రాలనుతీసి, వాటికి ప్రేక్షకులు అలవాటుపడేలా చేశారు. అటువంటి చౌకబారు చిత్రాలు తయారు చేస్తేనేగాని ప్రేక్షకులు విరగబడి చూడరేమో అన్న అభిప్రాయం దర్శకులకూ, నిర్మాతలకూ కలిగింది. అందు చేత, అట్లాంటి చిత్రాలే పుంఖానుపుంఖంగా తయారవుతున్నాయి. వీటి ప్రభావం యువతరం మీద ఎట్లా ఉంటుందన్న ఆలోచన ఎవ్వరికీ ఉండటంలేదు.'' అని ఎంతో బాధపడ్డారు ఇటీవల 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు' గ్రహీత, ప్రముఖ నిర్మాత, స్టూడియో అధినేత శ్రీ బి. నాగిరెడ్డి. ఈయనకు ఆసియాలోకెల్లా పెద్దదైన వాహినీ స్టూడియో ఉంది. అంగబలం ఉంది. అర్థబలం ఉంది. ఇప్పటి ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా చిత్రాలు నిర్మించలేక ఈయన దాదాపుగా చిత్ర నిర్మాణానికి దూరంగా ఉన్నారు.

**బి. ఎన్. రెడ్డి నిర్వేదం**

అవార్డు కింద ఈయనకు అందిన లక్ష రూపాయలను వెంటనే జాతీయ కరువునిధి'కి సమర్పించడం, ఈయన ఉదార స్వభావానికి తార్కాణం'

★



ఇటీవల జరిగిన అక్కినేని పుట్టినరోజు పండుగలో పాటలపోటీ విజేత బి. పి. వాణికి బహుమతిస్తున్న మళయాళ నటి పి. మోహిని; నెస్టా సుందరరామరెడ్డి.



'అజాతశత్రువు'లో కృష్ణ, అనూరాధ.

# అన్నగారి మాటలకు అర్థాలే వేరులే!

"నా దేశం" పత్రిక స్థాపన కోసం "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రం తీస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎన్. టి. ఆర్. అదిలో అనేకసార్లు చెప్పారు. నాగభైరవ కోటేశ్వరరావుచే పూర్తి స్క్రిప్టు రాయించారు. కొన్ని మేకప్‌టెస్టులు జరిగాయి కూడా. కాని, ఇటీవల రెండు నెలలుగా "దేశంలో దుర్భిక్షం విలయతాండవం చేస్తున్న తరుణంలో చిత్ర నిర్మాణంపట్ల దృష్టి మరల్చలేను. నా ప్రతిక్షణం ప్రజాసేవకే వినియోగించవలసిన సమయమిది" అని వేదికలమీద వెలిబుచ్చారు. చాలా మంది అది నమ్మారు. కాని, "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రనిర్మాణాన్ని ఆయన విరమించలేదని, త్వరలోనే బీహార్‌లోని సిద్ధేంద్ర ఆలయంలో షూటింగ్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు రూఢిగా తెలుస్తోంది. ప్రారంభించడానికి ముందే ఏ చిత్రానికి ఇంత ప్రచారం జరగలేదు. అందుకే కొనుగోలుదారులు ఎంత డబ్బు ఇడిగినా ఇవ్వడానికి సిద్ధపడ్డారు. ఈ పరిస్థితిలో ఆ చిత్రాన్ని ఎన్. టి. ఆర్. రూపొందించక తప్పదని విశ్వసనీయంగా తెలుస్తూంది. మరి, వేదికలమీద ఆయన ఆ చిత్ర నిర్మాణంపట్ల దృష్టి మరల్చలేనేమో అని అనడం ఎందుకో!

**బ్రహ్మర్షి షూటింగ్‌కు బీహార్‌లో ఏర్పాట్లు- కరువుకాటక్కి తీరికేలేదని ఉపన్యాసాలు!**

### పాపం జయప్రద

జయప్రద తన తమ్ముడు రాంకుమార్ హీరోగా "రాకీ" చిత్రం నిర్మించింది.

—కొరవ 9వ పేజీలో

# అమ్మకానికి సినీ అవార్డులు!

ఇటీవల సికింద్రాబాద్ నుంచి వలుగురైదుగురు వ్యక్తులు వచ్చి, ఒక నిర్మాతను కలుసుకున్నారు. తాము తెలుగు కళనచిత్రాల స్థాయిని పెంపొందించేందుకు ఒక సమితిని స్థాపించామనీ, ఉత్తమ చిత్రాలకూ- ఉత్తమ నటీనటులకూ, ఉత్తమ సాంకేతిక నిపుణులకూ అవార్డులిస్తామనీ తెలియజేసి, తమసంస్థకు పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇచ్చినవారి చిత్రం ఉత్తమమైనదిగా ఎంపిక చేస్తామని తెలియజేశారట. ఆ నిర్మాత నిర్ఘాంతపోయారు.

మన రాష్ట్రంలోని కొన్ని నగరాలలో ఇట్లా అవార్డులిచ్చే సంఘాలు కొన్ని ఉన్నాయి. వీళ్లు ఇచ్చే అవార్డుల వల్ల తెలుగుచిత్రాల స్థాయి ఎట్లా పెరుగుతుందో ఆ పెరుమాళ్ళకే ఎరుక! ఆఖరికి ఈ అవార్డులు ఇవ్వడం కూడా ఒక వ్యాపారంలా అయిపోయింది! ఇట్లా మరి కొన్ని సంఘాలు వెలిస్తే, అసలిక ఈ అవార్డులకు విలువ ఉంటూ ఉంటుందా?

**ఎందుకీ హిపోక్రసీ?**

### చిత్రాల దండయాత్ర

దసరానుంచి దీపావళి వరకు కలెక్షన్లు ఎక్కువగా ఉండేవి ఇదివరకు. అందుకే నిర్మాతలు దాదాపుంది ఈ పండుగ సీజనులోనే చిత్రాలను విడుదల చేయడానికి హడావిడి పడుతుంటారు. ఈ మారు కొందరు నిర్మాతలు కొన్ని సన్నివేశాలు షూట్ చేయవలసివచ్చినా వ్యవధిలేక అట్లాగే చిత్రాన్ని పూర్తిచేసి దేశంమీదికి వదలడానికి సిద్ధపడ్డారు. కొనుగోలుదారులకు కూడా నాలుగు డబ్బులు చేసుకోవడానికి ఇదే చక్కని సమయం. అందుకే ఈ సీజన్‌లో ఎన్నో చిత్రాలు విడుదలవుతున్నాయి. కొన్ని చిత్రాలకు తలాతోకాలేక ప్రేక్షకులకు అర్థంకావడం లేదు. పైగా దుర్భిక్షం, ద్రవ్యోల్బణంవల్ల అన్ని చిత్రాలనుచూసే ఓపిక, వ్యవధి ప్రజలకు ఉండటంలేదు. ఫలితంగా ఈ చిత్రాలు టుప్‌మని ఎగిరిపోతున్నాయి.

కాని, టి. వి. ల వల్ల వీడియోలవల్ల తమసినిమాలు ఆడటంలేదని నిర్మాతలు వాపోతున్నారు. ఈ సందర్భంలో

—కొరవ 9వ పేజీలో


నిర్మల వక్కపొడి

నిర్మల 10 పైసల వక్కపొడి

9-9-87 నుంచి కొత్త రుచిని

గమనించవలసిందిగా కోరుచున్నాము.







# చెప్పుడు

(4 వ పేజీ తరువాత)

ప్రొఫెసర్ ... ఈ ఆపరేషన్ ... తేను స్పష్టంగా చూగాను ... [illegible]

[illegible]

దీని ప్రకారం ఒక ఎలక్ట్రోడ్ ను ... మైక్రోఫోన్, స్పీచ్ ప్రాసెసర్, ట్రాన్స్ మిటర్ ... [illegible]

[illegible]

ఒకటి రెండు సంవత్సరాలు పడుతుంది. మొత్తంమీద ... ఈ వైద్య ప్రక్రియ ఒక వరం ... అయితే అది మన లాంటి సామాన్యుల అందుబాటులోకి ఎప్పుడు వస్తుందో చెప్పలేము. ★

## సినీ అవార్డులు

(7 వ పేజీ తరువాత)

... మర్డెలవాటిని ఆడిపోసుకుంటున్న సామెత గుర్తుకొస్తోంది.

[illegible]

... సినిమా ... పరిస్థితి ఏర్పడవచ్చు.

## అన్నగారి మాటలు

(7 వ పేజీ తరువాత)

ఎంతో మంది కొనగోలు దారులను చూపించింది. కాని, ఎవ్వరూ కొనడానికి ముందుకు రావడంలేదు. "కొత్త హీరో ఉన్న చిత్రాన్ని ఎవరు చూస్తారమ్మా"!

... సినిమారంగం పరిస్థితి ... చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో చిత్రం బాగానే ... హీరో కొత్తవాడవడంవల్లే ఆ చిత్రం ఇంతవరకు వెలుగు చూడలేకపోతోంది

[illegible]


సబ్ కలెక్టరువారి కార్యాలయము, గూడూరు

Rc. H. 5486/87 Date 20-9-87

**ఉప్పుడుబియ్యం వేలంప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా గూడూరు పట్టణములో అక్రమముగ నిల్వయుంచబడిన ఉప్పుడుబియ్యం 214 47 క్వింటాళ్లు గూడూరు సబ్-కలెక్టరువారు ... స్వాధీనపరచుకొని యున్నారు.

పై తెలుపబడిన సరకును 12-10-87 తేదీన ఉదయం 11 గంటలకు గూడూరు సబ్-కలెక్టరువారి కార్యాలయములో బహిరంగముగ వేలం వేయుదురు. సరకును చూడగోరువారు గూడూరు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దారు గారిని కలుసుకొని వారి అనుమతితో సరకును చూడవచ్చును. వేలంపాట హెచ్చు పాటదారునిపేర ధృవీకరించబడును. హెచ్చు పాటదారు వేలము ముగిసిన వెంటనే మొత్తము సొకము చెల్లించి సరుకును తీసికొనవలయును.

ప్రభుత్వమువారికి అంగీకారమైన గిట్టుబాటు ధర కుదిరిన వెంటనే వేలము ధృవీకరించబడును. వేలముపాట ఖరారు చేయుటకుగాని రద్దు పరచుటకుగాని గూడూరు సబ్-కలెక్టరువారికి అధికారము కలదు

జె. రేమండ్‌పీటర్
సబ్-కలెక్టరు, గూడూరు



టెలిగ్రామ్: నెల్‌బ్యాంకు ఫోను: 6044 ఆఫీసు 3413 అధ్యక్షుడు 4944 జెనరల్ మేనేజరు

# నెల్లూరుజిల్లా కేంద్ర సహకారబ్యాంకు లిమిటెడ్, నెల్లూరు

ప్రధాన కార్యాలయము : : నెల్లూరు (పోస్టుబాక్సు నం.6)

మా వాటాదారులకు, ఖాతాదారులకు, సిబ్బందికి మరియు శ్రేయోభిలాషులకు

## దసరా, దీపావళి శుభాకాంక్షలు

అధ్యక్షులు : శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

### తేది 1-4-1987 నుండి అమలులో వున్న డిపాజిట్లుపై వడ్డీరేట్లు

| | వడ్డీ శాతం | | |
|---|---|---|---|
| 1) సేవింగ్సు అకౌంటు పై | 5 1/2% | 5) 91 రోజుల నుండి 6 నెలల లోపు | 7% |
| 2) కరెంటు అకౌంటు | 1/2% | 6) 6 నెలలు అంతకు మించి మరియు 1 సంవత్సరంలోపు | 8 1/2% |
| 3) 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 3 1/2% | 7) 1 సంవత్సరం అంతకు మించి మరియు 2 సంవత్సరములలోపు | 9 1/2% |
| 4) 46 రోజుల నుండి 90 రోజుల వరకు | 4 1/2% | 8) 2 సంవత్సరములు మరియు అంతకు మించినకాలమునకు | 10 1/2% |

**మా బ్యాంకులో మీ పొదుపైన సొమ్మును నిల్వచేసి అన్ని బ్యాంకులకంటే అర్ధశాతము అధిక వడ్డీని పొందండి.**

బ్యాంకు ఖాతాదార్లకు ప్రత్యేక సౌకర్యములు :

1) మా బ్యాంకులో గల డిపాజిట్లపై డిపాజిటు ఇన్సూరెన్సు కార్పొరేషన్ వారి రక్షణ కలదు.
2) మా బ్యాంకులో ఆకర్షణీయమైన అనేక డిపాజిట్ల పథకములు కలవు.
3) అన్ని ముఖ్యపట్టణములపైన అతిస్వల్ప కమీషనుపై డ్రాఫ్టులు ఇవ్వబడును.
4) స్వల్ప కమీషనుతో బిల్లులు, చెక్కులు మరియు డ్రాఫ్టులు ఇవ్వబడును.
5) నెల్లూరు బ్రాంచి కావలి బ్రాంచి మరియు గూడూరు బ్రాంచిలలో సేఫ్ డిపాజిటు లాకర్ల సౌకర్యము కలదు.
6) అవసరమైనప్పుడు మీ డిపాజిటు హామీపై 85% వరకు రుణ సౌకర్యమును పొందవచ్చును.
7) మా శ్రీనిధి డిపాజిటు పథకములో 6 సంవత్సరముల 9 నెలల కాలంలో రెట్టింపు మొత్తమును చక్రవడ్డీతో పొందండి.

"ఈ బ్యాంకులో మీ పొదుపు మొత్తములు మన జిల్లా అర్థికాభివృద్ధికి వినియోగింపబడును.

బ్రాంచీలు : ఆత్మకూరు, ఉదయగిరి, గూడూరు, కావలి, రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, పొదలకూరు, కోట, కోవూరు మరియు వింజమూరు.

పి. ఆదినారాయణ, బి.ఎ.బియల్.హెచ్‌డిసి. జెనరల్ మేనేజరు

మా పురోభివృద్ధికి సహాయ సహకారాలందిస్తున్న
ఎగ్జిబిటర్లకు, చిత్ర నిర్మాతలకు, శ్రేయోభిలాషులకు

# విజయ దశమి శుభాకాంక్షలు



చిరంజీవి – విజయశాంతి

విజయఢంకా మ్రోగిస్తున్న 5వ వారం

విశ్వనాథ్

## స్వయంకృషి

ఏడిద నాగేశ్వరరావు

నెల్లూరు కావేరి (సి. సి.) లో

ఉ॥ 11.30 మ॥ 2.45 సా॥ 6.30 రా॥ 9.30

## మహాలక్ష్మి ఫిలిమ్స్ - నెల్లూరు

–: మా రాబోవు చిత్రాలు :–

శ్రీ వినయ్ ఆర్ట్ పిక్చర్స్
**మావూరి మగాడు**
కృష్ణ, శ్రీదేవి
దర్శకత్వం, కె. బాపయ్య, నిర్మాత: టి. శ్రీనివాసరెడ్డి

ఎ. ఎం. సి. ప్రొడక్షన్స్
**కిరాయి గూండా**
నాగార్జున, కృష్ణంరాజు, జయసుధ, అమల
దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి,
నిర్మాత: దొరస్వామిరాజు

శ్రీ జయంతి మూవీస్
**జగదేక వీరుడు**
నాగార్జున, శ్రీదేవి
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు
నిర్మాత: అశ్వనీదత్

చిరంజీవి నటించు
100వ చిత్రం
విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
**కొండవీటి దొంగ**
70 mm
ఇద్దరు ప్రఖ్యాత కథానాయికలతో
దర్శకత్వం:
ఎ. కోదండరామిరెడ్డి
నిర్మాత:
త్రివిక్రమరావు

టి. వి. ఎస్. ఎంటర్ ప్రైజెస్
**భానుమతిగారి మొగుడు**
బాలకృష్ణ - విజయశాంతి
నిర్మాత: డి వి కె రాజు దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి

గోపీఆర్ట్ పిక్చర్స్
**దొంగ రాముడు**
బాలకృష్ణ, మోహన్‌బాబు, రాధ
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు
నిర్మాత: తలసాని గోపి

రోజా మూవీస్
**జేబుదొంగ**
చిరంజీవి, రాధ, భానుప్రియ
దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి
నిర్మాత: అర్జునరాజు

Edited, Printed & Published by N. Dolandra Prasad at the Zamin Ryot Press, Nellore-524001